DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, జనవరి 25, 2026


## ఉత్సాహంగా ఐటీడీఏ ఉద్యోగుల క్రీడలు

- రెండో రోజు పోటీలను ప్రారంభించిన పీఓ బి.రాహుల్
- వారితో కలిసి ఆడి అలరించిన ప్రాజెక్ట్ అధికారి

భద్రాచలం, డిడి9 వార్త: కిన్నెరసాని క్రీడా మైదానంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల క్రీడా పోటీలు శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ క్రీడలను ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఘనంగా ప్రారంభించారు.



11 లో






# మున్సిపల్ ముసుగులో నకిలీ సర్వేలు

- అర్హులైన అభ్యర్థుల పేర్లను నొక్కి పట్టి
- నకిలీ అభ్యర్థుల పేర్లను లిస్ట్ లో పెట్టి
- పార్టీ విలువలు తాకట్టు పెట్టి
- తప్పుడు సర్వేలతో తప్పుదోవ పెట్టి
- ప్రజల్లో పట్టు ఉన్న అభ్యర్థులను కష్టాల్లో పెట్టి
- ప్రజల్లోకి వెళ్లి చేయాల్సిన సర్వే ని పక్కన పెట్టి
- కేవలం కాగితాలపై రాసిన సర్వే చూపెట్టి
- అభ్యర్థుల ఖరారు విషయంలో అధిష్టానాన్ని కన్ఫ్యూజన్ లో పెట్టి
- తూతూ మంత్రంగా సాగిన మునిసిపల్ ఎన్నికల సర్వే పై సర్వత్రా విమర్శలు
- రాజకీయ లబ్ధి కోసమే తప్ప ప్రజా శ్రేయస్సు కోసమే కాదంటూ ఆరోపణలు

2 లో

పార్టీ శ్రేయస్సు కై ప్రజా పాలనని అందించాలనే సదుద్దేశంతో పార్టీ అధిష్టానం కొంతమంది టీమ్ గా ఏర్పాటు చేసి ప్రజల్లోకి వెళ్లి నిష్పక్షపాతంగా సర్వేలు చేయించి లోటు పాట్లను తెలుసుకోమని పార్టీ నాయకుల పనితీరును మునిసిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను కేటాయించేందుకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పార్టీ అధిష్టానం సర్వే చేపట్టింది అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయాల్సిన సర్వేలు ప్రజల్లోకి వెళ్లకుండా పేపర్లకే పరిమిత మవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

వైరా,డిడి9 వార్తా




## మేడారం జాతరలో రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు

- 348 బి ఓ టి లు ఏర్పాటు
- అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- నిరంతర విధ్యుత్ సరఫరాకు 196 ట్రాన్సఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను



7 లో

మేడారం మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే ఉండడంతో జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగ కుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. ఈనెల 28 ప్రారంభమయ్యే జాతరకు హాజరయ్యే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు నీటిపా రుదల శాఖ గత జాతరలకన్నా అదనపు ఏర్పాట్లను చేసింది. ప్రధానంగా రెడ్డిగూడెం నుండి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జంపన్న వాగులో ఉన్న 29 ఇంఫిలిట్రేషన్ వెల్స్ ల పూడికను చేపట్టింది. స్నాన ఘట్టాలపై ఉన్న బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ లను పునరుద్ధ రించడంతోపాటు బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లకు నిరంతర నీటిని అందించేందుకు ఇంఫిల్టరేషన్ వెల్స్ లో సుబ్మెర్సిబుల్ పంపులను ఏరాటు చేసి పైప్ లైన్లను నీటిపారుదల శాఖ చేపట్టింది.


డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో

## మావోయిస్టుల లొంగుబాటు

- ప్రభుత్వ పునరావాస పథకాలన్నీ అమలు
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

5 లో






# మున్సిపల్ ముసుగులో నకిలీ సర్వేలు

పార్టీ శ్రేయస్సు కై ప్రజా పాలనని అందించాలనే సదుద్దేశంతో పార్టీ అధిష్టానం కొంతమంది టీమ్ గా ఏర్పాటు చేసి ప్రజల్లోకి వెళ్లి నిష్పక్షపాతంగా సర్వేలు చేయించి లోటు పాట్లను తెలుసు కోమని పార్టీ నాయకుల పనితీరును మునిసిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను కేటా యించేందుకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పార్టీ అధిష్టానం సర్వే చేపట్టింది అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేయాల్సిన సర్వేలు ప్రజల్లోకి వెళ్లకుండా పేపర్లకే పరిమిత మవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

- అర్హులైన అభ్యర్థుల పేర్లను నొక్కి పట్టి
- నకిలీ అభ్యర్థుల పేర్లను లిస్ట్ లో పెట్టి
- పార్టీ విలువలు తాకట్టు పెట్టి
- తప్పుడు సర్వేలతో తప్పుదోవ పెట్టి
- ప్రజల్లో పట్టు ఉన్న అభ్యర్థులను కష్టాల్లో పెట్టి
- ప్రజల్లోకి వెళ్లి చేయాల్సిన సర్వే ని పక్కన పెట్టి
- కేవలం కాగితాలపై రాసిన సర్వే చూ పెట్టి
- అభ్యర్థుల ఖరారు విషయంలో అధిష్టానాన్ని కన్ఫ్యూజన్ లో పెట్టి
- తూతూ మంత్రంగా సాగిన మునిసిపల్ ఎన్నికల సర్వే పై సర్వత్రా విమర్శలు
- రాజకీయ లబ్ధి కోసమే తప్ప ప్రజా శ్రేయస్సు కోసమే కాదంటూ ఆరోపణలు

**వైరా,డిడి9 వార్తా :** వైరా మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, సర్వే అనే పేరుతో సాగుతున్న నకిలీ రాజకీయ వ్యవహారాలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ప్రజల్లోకి వెళ్లి ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకోవాల్సిన సర్వే ప్రక్రియ, ప్రస్తుతం తూతూ మంత్రంగా, కేవలం కాగితాలకే పరిమితమైందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రజల్లో పట్టు ఉన్న అసలైన అభ్యర్థుల పేర్లను కావాలనే నొక్కి పెట్టి, పార్టీకి, ప్రజలకు సంబంధం లేని నకిలీ అభ్యర్థులను సర్వే జాబితాల్లో చేర్చి, అనుకూల వ్యక్తులకే మార్గం సుగమం చేసేలా సర్వే ఫలితాలను మలుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## సాధారణంగా సర్వే అంటే

ఎక్కడ జరిగింది?, ఎప్పుడు జరిగింది?,ఎవరు నిర్వహించారు?,ఎంతమంది ఓటర్ల అభిప్రాయం తీసుకున్నారు?,అనే అంశాలపై స్పష్టత ఉండాలి. కానీ ప్రస్తుత మున్సిపల్ సర్వేల విషయంలో ఈ కనీస వివరాలేవీ బయటకు రావడం లేదు. ప్రజల్లోకి వెళ్లకుండా,ఓటర్లను కలవకుండా, కేవలం కాగితాలపై రాసిన నివేదికలను పార్టీ పెద్దలకు చూపిస్తూ,అదే ప్రజాభిప్రాయమన్నట్లు ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ విలువలకే తూట్లు పొడుస్తున్న తప్పుడు సర్వేల కారణంగా,ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన నాయకులు,ప్రజల్లో గుర్తింపు, నమ్మకం ఉన్న అభ్యర్థులుకి మొండి చెయ్యి చూపించి టికెట్ల రేస్ లో నుండి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు అంతే కాదు దీనివల్ల పార్టీ వ్యవహారాల్లో సైతం వెనుకపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ విలువలను తాకట్టు పెట్టి,వ్యక్తిగత లబ్ధికే పెద్ద పీట వేస్తున్న ఈ విధానం రాబోయే ఎన్నికల్లో పార్టీకి తీరని నష్టం చేస్తుందన్న హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారం ప్రజల శ్రేయస్సు కోసమా? లేక కొందరి రాజకీయ లబ్ధి కోసమా? అన్న ప్రశ్నను ముందుకు తెస్తోంది. నిజమైన ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించని సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయిస్తే,అది ప్రజాస్వామ్యానికే తూట్లు పొడిచినట్లేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్వే విధానం, ఆధారాలు, నివేదికలపై స్పష్టత లేకపోవడం మున్సిపల్ ఎన్నికల పారదర్శకతపై తీవ్ర సందేహాలను కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ పెద్దలు స్పందించి, నిజమైన సర్వే వివరాలు, ఆధారాలు బహిర్గతం చేయాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మున్సిపల్ ముసుగులో సాగుతున్న నకిలీ సర్వేలు కేవలం అభ్యర్థులను కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థనే దెబ్బతీసే ప్రమాదం ఉందన్నది రాజకీయ వర్గాల హెచ్చరిక. నిజమైన ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా తప్పుడు సర్వేలతో తప్పుదోవ పట్టిస్తే, దాని ప్రభావం చివరికి పార్టీపై, ప్రజలపై తప్పక పడుతుందనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.



# గంగానగర్ 5వ డివిజన్‌లో డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**డిడి9వార్త / రామగుండం జనవరి 25:**

రామగుండం నియోజకవర్గం గోదావరిఖని గంగానగర్ 5వ డివిజన్ లోని రెండవ వీధిలో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ పనులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు విజయవంతంగా పూర్తి కావడం జరిగింది.ఈ సందర్భంగా రెండో వీధి ప్రజలు మాట్లాడుతూ "గతంలో ఉన్న ఎమ్మెల్యేలు, మేయర్లు, మున్సిపల్ అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నప్పటికీ ఈ సమస్యకు ఎలాంటి పరిష్కారం దక్కలేదని తెలిపారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చొరవతో పాటు 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి కృషి



ఫలితంగా ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని వారు పేర్కొన్నారు.ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే కి, కాంగ్రెస్ నాయకత్వానికి తాము రుణపడి ఉంటామని ప్రజలు తెలియజేశారు.అలాగే రాబోయే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కుందూరు శ్రీనివాస్ రెడ్డి ని కార్పొరేటర్ గా డివిజన్ ప్రజలంతా ఐక్యంగా గెలిపించుకుంటామని" వారు స్పష్టంగా తెలిపారు .ఈ సందర్భంగా 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "గంగానగర్‌లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ మన శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చొరవ వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ పూర్తికావడం పట్ల తాము ఎంతో సంతోషంగా ఉన్నామని,ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. అలాగే 5వ డివిజన్‌లో అధిష్టానం ఎవరికి కార్పొరేటర్ టికెట్ ఇచ్చినా,కాంగ్రెస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి వారిని గెలిపించుకుంటామని" ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగానగర్ కు చెందిన లక్ష్మణ్ గౌడ్, కనకయ్య, రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# న్యాయవాదులుకి మరియు స్టాఫ్ కి మధ్య హోరా హోరి క్రికెట్ మ్యాచ్

**డిడి9వార్త / రామగుండం జనవరి 25:**

గోదావరిఖని జనవరి 26 .2026 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు స్థానిక శాతవాహన యూనివర్సిటీ పీజీ కాలేజ్ గ్రౌండ్ లో న్యాయవాదులకు మరియు గోదావరిఖని జ్యుడిషియల్ ఎంప్లాయిస్ స్టాఫ్ మధ్య జరిగిన హోరాహోరీ క్రికెట్ మ్యాచ్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ డాక్టర్ శ్రీనివాసరావు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజలకు సరియైన న్యాయాన్ని అందించే వీలు ఉంటుంది అని తెలియజేశారు.టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కోర్టు సిబ్బంది జట్టు మొదట బ్యాటింగ్ చేపట్టిన న్యాయవాద జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 67 పరుగులు చేయగా బ్యాటింగ్ చేపట్టిన కోర్టు స్టాఫ్ జట్టు ఆరు ఓవర్లు ముగిసేలోపు విజయాన్ని సాధించింది ఈ మ్యాచ్ లో న్యాయవాద జట్టుకు రామటెంకి శ్రీనివాస్, మరియు కోర్టు స్టాఫ్ సిబ్బంది జట్టు కెప్టెన్ గా వేణు, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ జీవన్ సూరజ్ సింగ్,మరియు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట్ సచిన్ రెడ్డి, మరియు ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, కోశాధికారి ఎండి ఉమర్, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శోభారాణి, ఏ జి పి,శాంతన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు కొత్త కాపు సుధాకర్ రెడ్డి , పెట్టం శ్రీనివాస్, చందాల శైలజ,పంగ శంక,ర్ రామటెంకీ శ్రీనివాస్,గుర్రాల రాజేందర్, ఆసంపల్లి రవీందర్. కోర్టు సిబ్బంది జూనియర్ మరియు సీనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 43 వ డివిజన్ ని కాలుష్య కోరల్లో నుండి కాపాడుకుందాం

- **డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా అడుగులేస్తున్నా...**
- **డివిజన్ ను విచ్ఛిన్నం చేయదలిస్తే ప్రాణాలెదురొడ్డి నిలుస్తా.**
- **నిరుద్యోగ యువతకి అండగా నేనుంటా, ఇంటి ఇంటా ప్రచారంలో మద్దెల దినేష్.**



**డిడి9వార్త / రామగుండం జనవరి 25:**

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా 43వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థిగా మద్దెల దినేష్ శనివారం డివిజన్ లో ఇంటి ఇంటికి ప్రచారం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 43వ డివిజన్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని డివిజన్ అభివృద్దే లక్ష్యంగా కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. ఈసారి ఎన్నికల్లో డివిజన్ ప్రజలు ఆశీర్వదీస్తున్నారని, నిరంతరం డివిజన్ సమస్యలే కాకుండా , రామగుండం కార్పోరేషన్లో నెలకొన్న సమస్యలపై నిత్యం పోరాడుతూ వాటిని పరిష్కరించే ప్రయత్నాలను డివిజన్ ప్రజలు గుర్తించడం మరియు ఈసారి ఎన్నికలలో మీ గెలుపుకు పూర్తి సహకారం మేము అందిస్తామని హామీ ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. గతంలో రెండు పర్యాయాలు కార్పోరేటర్ గా పోటీ చేస్తే పాలకపక్ష నేతలు కుట్రలు పన్ని ప్రశ్నించే గొంతుక గెలిస్తే తమ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని ఆర్థికబలంతో మా ఓటమిలో క్రియాశీలక పాత్ర పోషించినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఎలాంటి అధికారం లేకున్నా డివిజన్ ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా,నా ప్రాంతాన్ని, డివిజన్ ను కాపాడుకోవాలని అటు సింగరేణి, ఇటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతోనే కాకుండా ప్రభుత్వాలతో అలుపెరగని పోరాటాలు చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకి పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నో పరిశ్రమలు ఉంటున్నప్పటికీ యువతకి ఉపాధి చూపటంలో అధికార నేతలు విఫలం అయ్యారని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయడంలో పాలకులు విఫలం అవుతున్నారని కనుక నేను గెలిస్తే డివిజన్ ప్రజలకు అండగా ఉండి అవకాశం ఉన్న చోట డివిజన్ లోని నిరుద్యోగ యువతకి త్వరితగతిన ఉపాధి కల్పిస్తానని, డివిజన్ ప్రజల ఇంటి బిడ్డగా సమస్య పరిష్కారం చేసే దిశగా అడుగులేస్తూ నా డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా అడుగులేస్తున్న నన్ను ఆదరించి డివిజన్ ప్రగతికి తోడ్పాటునందిస్తానని ఆయన పేర్కొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

- **విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తా**
- **విద్యార్థులకు మరుగుదొడ్లు నెల రోజుల్లో పూర్తి చేస్తా**
- **లక్ష్మీదేవి పేట గ్రామ సర్పంచ్ వంశావతి రమేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

లక్ష్మీదేవి పేట గ్రామంలోని పాఠశాలలకు అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచి బొమ్మ కంటి వంశావతి రమేష్ అన్నారు. ఉప సర్పంచ్ కుండ తిరుపతి తో కలిసి ఆయన పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యున్నతికి తాను కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు కావలసిన కనీస వసతులు కల్పించేందుకు తాను కృతనిచ్చేయంతో ఉన్నానని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మాణం నెల రోజుల్లో పూర్తి చేస్తానని, అలాగే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండి సురేష్, సూత్రాల రవి, నాయకులు వెంబటి సదయ్య, మద్దెల రమేష్, చిర్ర వీరస్వామి, చెవుల జనకరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారు.

# కారేపల్లి సంత నిలుపుదల చేయాలని తీర్మానం

**డిడి9 వార్త జనవరి24 ఖమ్మం బ్యూరో (కారేపల్లి):**

కారేపల్లి సంత ను నిలుపుదల చేయాలని గ్రామపంచాయతీ పాలక వర్గం తీర్మానించినట్లు పంచాయతీ కార్యదర్శి నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు.సంతకు వచ్చు ఆదాయంలో గ్రామపంచాయతీకి 15శాతం చెల్లించాలని, దానిని 2014 నుండి చెల్లించటంలేదని ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి గ్రామపంచాయతీ తీర్మానం నెం.20 ద్వారా ఆదివారం జరిగే సంత ను నిలుపుదల చేస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు.

# నేటి నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

- **భద్రాచలం, పాల్వంచ డిపోల నుంచి సర్వీసులు ప్రారంభం**

**భద్రాచలం, జనవరి 24 (డిడి 9 వార్త)**

నేటి నుంచి ఈ నెల 30 వరకు మేడారం సమ్మక్క సార్లమ్మ జాతర సందర్భంగా టిఎస్ఆర్టిసి భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం జోగయ్య తెలిపారు. భద్రాచలం, పాల్వంచ నుంచి సర్వీసులు నడిపిస్తున్నామని, ఈ అవకాశాన్ని మేడారం వెళ్లే భక్తులు ఉపయోగించుకోవాలని కోరారు. భద్రాచలం నుండి మేడారం వరకు ఫుల్ టికెట్టు రూ.300 హాఫ్ టికెట్టు రూ.150 ఉంటుందని, అలాగే పాల్వంచ నుండి ఫుల్ టికెట్టు రూ.310, హాఫ్ టికెట్ రూ.170 ఉంటుందని వివరించారు. ఎవరైనా 50 మంది ప్రయాణికులు ఉంటే మీ ఇంటి వద్ద నుండే మేడారంకు బస్సును ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. వివరములకు 9505198590, 930612253,9553990399, 9885148415 సంప్రదించాలని కోరారు.





# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే టిటియు లక్ష్యం

- **టిటియు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వర్ అహ్మద్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని టిటియు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వర్ అన్నారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారము గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటియు సంఘం అనేది ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యావ్యవస్థ పటిష్టతకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండి సురేష్, సూత్రాల రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుధాకర్, సలేంద్రం, సోనాలిక ఆఫీస్ సబార్డినెట్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

- **ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ(ఎం)ను ఆదరించండి**
- **సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**వైరా, జనవరి 24(డిడి9 వార్త ):**
రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పట్టణ నాయకురాలు మచ్చా మణి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడే సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించి మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో సిపిఎం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, అన్ని వార్డులలో డ్రైనేజీ, వీధిలైట్లు, అంతర్గత రోడ్లు తదితర స్థానిక సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి బత్తీరన్న, సంక్రాంతి నర్సయ్య, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# 22.27 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

- **పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.**
- **వాడవాడలా తిరిగి అన్ని వాడల్లో అభివృద్ధి చేస్తా.**
- **మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.**
- **పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.**



**డిడి9వార్త / పెద్దపల్లి జనవరి 25:**
పెద్దపల్లి పట్టణంలోని 1వ వార్డులో 1.01కోట్లు, 2వ వార్డులో 88.36లక్షలు, 3వ వార్డులో 78.80లక్షలు, 8వ వార్డులో 3.12 కోట్లు,9 వ వార్డులో 2.45 కోట్లు, 11 వ వార్డు లో 2.94 కోట్లు,14 వ వార్డులో 89.77లక్షలు,15 వ వార్డు లో 03.33 కోట్లు,16 వ వార్డులో 84.21లక్షలు,31 వ వార్డులో 2.96 కోట్లు, 32 వ వార్డులో 69.39 లక్షలు, 33 వ వార్డులో 69.94 లక్షలు మరియు 15,17 వార్డు ల్లో BT రోడ్ల నిర్మాణం కోసం 1.65కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తాను ప్రజల కోసం ఎలాంటి అభివృద్ధి పనులు అడిగినప్పటికీ కాదనకుండా మంజూరు చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి అభివృద్ధి ధ్యేయంగా మరింత దూకుడుగా అడుగులు వేస్తున్నామని. అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడీఎఫ్) నిధులు రూ.63 కోట్లు పెద్దపల్లి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేయించడం జరిగింది.అని అన్నారు. పట్టణములో ఏ వార్డులో కానీ నిలిచిపోయిన సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజలకు సమన్యాయం చేయడం కోసమే పనిచేస్తున్నానని నాకు ఏ వ్యాపారాలు లేవని ఎప్పుడు ప్రజల తోటే మమేకమై మీ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నాను అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నా మీద ఉన్న అభిమానంతో మీరు నన్ను ఎమ్మెల్యేను చేస్తే వాడవాడలా తిరిగి అన్ని వాడల్లో అభివృద్ధి చేస్తాను అన్నారు అలాగే పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,10 లక్షల ఆరోగ్య శ్రీ. సన్న బియ్యం, రేషన్ కార్డు లతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామన్నారు...

అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అని గుర్తు చేశారు. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిని, ప్రతి సమస్యను తాను ప్రత్యక్షంగా చూస్తూ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయరమణా రావు హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల కోసం ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తమను గుర్తించాలని ఆయన మున్సిపల్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు, పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తీర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మరియు పలు వార్డులా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాగేపల్లిలో విద్యుత్ సమస్యలపై ప్రజాబాట

**మంథని, జనవరి 24 (డిడి 9 వార్త);**
రామగిరి మండల నాగేపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలపై సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండల ఏఈ, సబ్ ఇన్స్పెక్టర్, ఇతర అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి విరిగిన విద్యుత్ పోల్స్, సరఫరా అంతరాయం వంటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గుర్తించిన సమస్యలకు త్వరలోనే పరిష్కారం చేపడతామని అధికారులు తెలిపారు.

అలాగే నాగేపల్లి గ్రామానికి మంజూరైన నాలుగు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు పత్రాలను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ యాసం సతీష్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యుడు పందుల సోము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజమల్లు, ఈదునూరి విజయ, పోలు రమేష్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామాభివృద్ధిపై దృష్టి సారిద్దాం...అందరి సహకారం అవసరం

- **సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**మంథని జనవరి 24(డిడి 9 వార్త);**
గ్రామభివృద్ధిపై దృష్టి సారిద్దాం... అందరి సహకారం అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొట్టమొదటి గ్రామసభ జరిగింది. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతోపాటు స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులు కూడా అభివృద్ధిలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో కావలసిన సిమెంటు రోడ్లు డ్రైనేజీలు ఇతర సమస్యల పై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఏ.ఈ.ఓ గుడికందుల అరవింద్, జీపీఓ వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్.పీ కర్రవుల నవ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఏ.ఎన్.ఎం గడ్డం సునీత పాల్గొన్నారు.



# రామగుండం మావోయిస్టుల లొంగుబాటు

**డిడి9వార్త / రామగుండం జనవరి 25:**

కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం అంబర్ కిశోర్ ఝా,ఐ పి ఎస్,ఎదుట 08 మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టుల లొంగుబాటు.

లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తాం.

ఈ రోజు అనగా, .24.01.2026 తేదీన నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేటు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహాకారాలు మరియు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని, కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఎదుట కమిషనరేటు కార్యాలయంలో లొంగిపోయారు.

**లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరములు:**

లొంగిపోయిన ఎనిమిది మంది వ్యక్తులు మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేశారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.



1. ధర్మాజీ శ్రీకాంత్, తండ్రి: భీమయ్య, వయస్సు: 33 సంవత్సరాలు, ప్రస్తుతం నివాసం: ఇటీక్యాల ఎల్ ఎక్స్ పి టీ.ఎన్/ఓ,చెగ్యాం గ్రామం,వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా.

2019 నుండి సిపిఐ (మావోయిస్టు) కోరియర్‌గా పనిచేశాడు. 2024లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు అయ్యాడు. జైలు నుండి విడుదలైన అనంతరం మళ్లీ తిరిగి ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో చేరి, పార్టీ మెంబర్‌గా ప్రమోషన్ పొందాడు. కంకనాల రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి సీనియర్ మావోయిస్టు నాయకులకు కొరియర్‌గా పనిచేశాడు.

2. పొడియం కాములు, వయస్సు: 30 సంవత్సరాలు, మిలీషియా కమాండర్. స్థానిక మిలీషియా సమీకరణ మరియు నాయకత్వంలో కీలక పాత్ర పోషించాడు. 2024 లో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ అయినాడు, మరల 2025 లో విడుదలై తన కార్యకలాపాలను కొనసాగించాడు.

3. ముడియం జోగ, , వయస్సు: 25 సంవత్సరాలు, చైతన్య నాట్య మండలితో సంబంధం కలిగి, సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.

4. కుంజం లక్కె (స్త్రీ), వయస్సు:23 సంవత్సరాలు, పార్టీ మెంబర్. భద్రు ఆధ్వర్యంలో పనిచేసింది. ఆంధ్ర ఎన్‌కౌంటర్‌లో తప్పించుకుంది. ఆ ఎన్‌కౌంటర్‌లో వరంగల్‌కు చెందిన మాచెర్ల యేసోబు @ జగన్ (ఆర్ సి ఏం ) చనిపోయాడు.

5. మోదం భీమ, వయస్సు:30 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. మావోయిస్టు కి స్థానిక సహాయక కార్యకలాపాల్లో పాల్గొన్నాడు.

6. కుంజం ఉంగా, వయస్సు:28 సంవత్సరాలు, GAD కమాండర్. స్థానిక గూడాచర్య సమాచారం సేకరణ మరియు లాజిస్టిక్స్ బాధ్యతలు నిర్వహించాడు.

7. ముడికం సుక్రం, వయస్సు:25 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు. స్థానిక ప్రాంత కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉన్నాడు.

8. ముడియం మంగు, వయస్సు:50 సంవత్సరాలు, మిలీషియా సభ్యుడు, జంగిల్ కమిటీ.

శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ కి చెందిన వాడు, మిగిలిన వాళ్ళందరూ ఛతీస్ ఘడ్ రాష్ట్రం ,బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారు.

**మీ ఊరికి రండి! మావోయిస్టులకు పోలీస్ వారి ఆహ్వానం!!**

రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ తరుపున, అజ్ఞాతములో ఉన్న మావోయిస్టులను జన జీవన స్రవంతి లోకి రావాలిసినది గా కోరుచున్నాము. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాము. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు మరియు ఇతర సహాయ సహకారాలు అందిస్తుంది. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నీవిధాల తోడ్పాటును అందిస్తుంది. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేటు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని హామీ ఇస్తున్నాం. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారు. మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయింది. చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదు. అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లా మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం.

**పోరు వద్దు!! - ఊరు ముద్దు!!**

ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! జనజీవన స్రవంతిలో కలవండి!!

ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సేవలో రాధా టిఎంటి స్టీల్

- మేడారంలో ఉచితంగా మినరల్ వాటర్
- మూడు జాతరల నుండి భక్తులకు సేవలు
- కంపెనీ ఎండి సుమన్




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాధా టిఎంటి స్టీల్ సంస్థ గత మూడు జాతరల నుండి నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ఎండీ సుమన్ సరాఫ్,డైరెక్టర్ అక్షత్ సరాఫ్ తెలిపారు.ఈ క్రమంలో శనివారం మేడారంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలను వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మేడారం గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సుమన్ సరాఫ్ మాట్లాడుతూ..ఆసియా ఖండం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో భక్తుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో ఉచిత మినరల్ వాటర్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేస్తామని అన్నారు.అలాగే మేడారం ప్రాంతంతో పాటు జాతరకు వచ్చే ప్రధాన మార్గాలు,కీలక ప్రదేశాల్లో భక్తులకు అవగాహన కల్పించే బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థగా,సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డిపిఓ కొండా వెంకయ్య పలువురు ప్రజా ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులైన కంపెనీ జీఎం వీరేష్‌కుమార్,ఏజీఎం నరేష్ గౌడ్,వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్, కంపెనీ డీలర్ గంగిశెట్టి శ్రీని వాస్,లయన్ నాగరాజు, లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే జనరల్ వార్డుల్లో పోటీకి సిద్ధం

**వైరా, జనవరి 24 (డిడి9 వార్త):**



మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే మున్సిపాలిటీలోని జనరల్ వార్డుల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ వైరా పట్టణ నాయకుడు వీరంశెట్టి సీతారాములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్న వీరంశెట్టి సీతారాములు, పార్టీ బలోపేతం లక్ష్యంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల్లో విశ్వాసం పెంచే విధంగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా మొదటి వార్డులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సీనియర్ నాయకులతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని ముందుకు నడిపించడంలో తన వంతు పాత్ర పోషించారు. అలాగే ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షానే ఉంటుందనే భరోసా కల్పించారు.

ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలపై తన అభిప్రాయాన్ని వెల్లడించిన వీరంశెట్టి సీతారాములు, కాంగ్రెస్ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశిస్తే జనరల్ వార్డుల్లో ఎక్కడి నుంచైనా తప్పకుండా పోటీ చేస్తానని తెలిపారు. పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యమని, కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఆయన అన్నారు.




# విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట

- మంథని ఏడిఈ వంగల వెంకట్.

**మంథని, జనవరి 24(డిడి 9 వార్త);**

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని మంథని ఎన్ పి డి సి ఎల్.. ఏ డి ఈ వంగల వెంకట్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాటతో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టడం జరుగుతుందని గ్రామాల్లో ఏదైనా విద్యుత్ ఉన్నచో వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మంథని ఎన్ పి డి సి ఎల్. ఏ డి ఈ. వంగల వెంకట్ అన్నారు. శనివారం జూలపల్లి గ్రామ సర్పంచ్ పోల్ దాసరి వనిత సాయికుమార్ అధ్యక్షతన విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలపల్లి గ్రామంలో ఐరన్ విద్యుత్ పోలులను విరిగిన కరెంట్ స్తంభాలను తోపాటు వివిధ సమస్యలను గ్రామంలో తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏదైనా విద్యుత్ సమస్య ఉన్నచో అధికారులకు తెలియజేయాలని కోరారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకొని త్వరిత గతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఏదైనా విద్యుత్ బిల్లుల సమస్యలు ఉన్నాచో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సిరి పల్లి కృష్ణ,, లైన్మెన్ కలవేన ఓదెలు ముదిరాజ్ ,బంగారు నాగరాజు ,అసిస్టెంట్ లైన్మెన్లు పడాల కుమార్ గౌడ్ ,మహంకాళి శ్రీనివాస్ ,గోస్కుల చంద్రమౌళి, నల్లవెల్లి జలపతి, తో పాటు పెల్సూరి సంతు, దోమ్మర్ల సునీల్ , ఉప సర్పంచ్ గడ్డం రాజ మహేందర్, వార్డు సభ్యులు వేముల సత్యనారాయణ,చొప్పరి సంతోష్, బొల్లంపల్లి సంతోష్‌కుమార్, ఇరుగురాళ్ల రాజేష్ కారోబార్ భూమయ్య,పాల్గొన్నారు.




# అడవుల్లో ప్లాస్టిక్ నిర్మూలన బోర్డుల ఆవిష్కరణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**


రాంకో సిమెంట్ వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన,ఫైర్ కంట్రోల్ మరియు అడవి జంతువులకు ఆహారము వేయరాదు అనే అంశానికి సంబంధించిన అవగాహన స్టిక్కర్ బోర్డులు శ్రీమతి సిహెచ్ సువర్ణ ఐఎఫ్ఎస్,ప్రిన్సిపల్స్ చీఫ్ కన్సన్,వాటర్ హెచ్ ఓ పి పి హైదరాబాద్ చేతుల మీదుగా నేడు ఆవిష్కరించడం జరిగింది.ప్రస్తుత మేడారం జాతర సందర్భంగా భక్తులకు మరియు పర్యాటకులకు అవగాహన నిమిత్తం ములుగు, పస్రా, తాడ్వాయి మధ్య జాతీయ రహదారికి ఇరు వైపుల ఈ అవగాహన బోర్డు లు ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ. బి. ప్రభాకర్ ఐఎఫ్ఎస్ సిసిఎఫ్. కాళేశ్వరం (భూపాలపల్లి), శ్రీ రాహుల్ కిషన్ జాదవ్ ఐఎఫ్ఎస్ డీఎఫ్ఓ ములుగు, కె. సత్తయ్య ఎఫ్ డి ఓ ములుగు , డోలి శంకర్ ఎఫ్ ఆర్ వో ములుగు,రాంకో సిమెంట్ లిమిటెడ్ కి సంబందించిన జి శర్వన న్,సీనియర్ మేనేజర్ మార్కెటింగ్ టి వినయ్ కుమార్ జూనియర్ మేనేజర్ మార్కెటింగ్,డి సాయి ఆదర్శ,మానేజ్మెంట్ ట్రైనీ డి. మెహన్,ఇంజనీర్ టెక్నికల్ సోర్సస్ డీవై ఆర్ఓ లు, ఎఫ్ బిఓ లు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంలో వైద్య విద్యార్థుల సర్వే

**మంథని, జనవరి 24 (డిడి 9 వార్త);**

కమాన్ పూర్ మండల కేంద్రంలో రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల మూడవ సంవత్సరము వైద్య విద్యార్థులు దత్తత గ్రామాన్ని సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారం కుటుంబ దత్తత కార్యక్రమాన్ని కమాన్ పూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఆయా వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి వారి యొక్క ఆరోగ్య సమాచారం మరియు కుటుంబ ఆర్థిక కాలాలు గుణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.స్థితిగతులను అడిగి తెలుసుకుని సమాచారాన్ని సేకరించారు. అలాగే తమ ఇండ్ల వద్ద ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని పరిశుభ్రతగా ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందించే వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాల అమలుతీరును క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వే కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి సింగ్, వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ ,పి రవీందర్ ,టి నాగరాజు, డాక్టర్ సల్మా తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఓటు వేయండి: మంత్రులు

**డిడి 9 వార్త మహబూబాద్ జిల్లా బ్యూరో జనవరి 24:**

ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఓటు వేయాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. దేశమంతా తెలంగాణ వైపు చూసేలా సమ్మక్కసారక్క జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఇవాళ తెలంగాణ ప్రభుత్వంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సలహాదారులు వేం నరేందర్ రెడ్డిలు కీలకంగా ఉన్నారని,మహబూబాద్ జిల్లాకు గత పదేళ్లలో తీసుకురాని నిధులను వేం నరేందర్ రెడ్డి రెండేళ్లలోనే తీసుకువచ్చారనీ, మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ఎన్నికల్లో గెలువగానే మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకుపోతున్నారనీ సీతక్క అన్నారు. మహిళలకు అధికారం ఇస్తే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనీ, మహిళలు, మహిళ సంఘాలు తీసుకున్న రుణాలు మాఫీ చేశామని ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామచంద్రనాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ , మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్. పి డాక్టర్ శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఎస్పి

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా జనవరి 24:**

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. "అర్రైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలో హెల్మెట్లు ధరించి ప్రజలకు, హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, గత 9 రోజులుగా జిల్లావ్యాప్తంగా "అర్రైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ 9 రోజుల కాలంలో

రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలు, బైక్ ర్యాలీలు, పాఠశాలలు -కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు.హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు,కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే మరణాలు




కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి "అర్రైవ్ అలైవ్" సందేశాన్ని ఆచరణలో పెట్టాలని జిల్లా ఎస్పీ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, డీఎస్పీ తిరుపతిరావు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో చిక్కుకున్న 43వ డివిజన్‌ను కాపాడుకుందాం

- **డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పోరాటం – మద్దెల దినేష్**
- **ఇంటి ఇంటా ప్రచారం ప్రారంభించిన 43వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 24 (డిడి9 వార్త):**

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి ప్రభావిత 43వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థిగా మద్దెల దినేష్ శనివారం డివిజన్‌లో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలుష్యం, నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన 43వ డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

డివిజన్‌ను విచ్ఛిన్నం చేయాలనే కుట్రలకు ఎదురొడ్డి నిలుస్తానని, అవసరమైతే ప్రాణాలర్పించడానికి కూడా సిద్ధమని మద్దెల దినేష్ స్పష్టమైన హెచ్చరిక చేశారు. డివిజన్ ప్రజల ఆశీర్వాదంతో ఈసారి గెలుపు ఖాయమని, ప్రజల మద్దతే తన బలమని పేర్కొన్నారు.



**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే నా ఆయుధం**

గతంలో రెండు సార్లు కార్పోరేటర్‌గా పోటీ చేసిన సందర్భాల్లో పాలకపక్షాల కుట్రలు, ఆర్థిక బలం కారణంగా ఓటమి ఎదురైనా, ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ఎలాంటి పదవులు లేకున్నా డివిజన్ సమస్యలపై నిరంతరం పోరాడుతున్నానని తెలిపారు. సింగరేణి, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులతోనే కాకుండా ప్రభుత్వాలతో కూడా అలుపెరగని పోరాటాలు చేస్తూ ప్రాంతాన్ని కాపాడుతున్నానని అన్నారు.

**నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తా**

పారిశ్రామిక ప్రాంతంగా పేరున్న రామగుండంలో పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. తాను గెలిస్తే అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తానని, సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా పోరాడతానని హామీ ఇచ్చారు.

**ఇంటి బిడ్డగా... సేవకుడిగా ముందడుగు**

డివిజన్ ప్రజల ఇంటి బిడ్డగా వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, 43వ డివిజన్ అభివృద్ధికి తనకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. డివిజన్ ప్రగతే లక్ష్యంగా అడుగులు వేస్తున్న నన్ను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





# మేడారం జాతరలో రూ. 50 కోట్ల నిధులతో స్నాన ఘట్టాలు, 348 బి ఓ టి లు ఏర్పాటు

- **అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు**
- **నిరంతర విద్యుత్ సరఫరాకు 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారం మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే ఉండడంతో జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా రాష్ట్రప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. ఈనెల 28 ప్రారంభమయ్యే జాతరకు హాజరయ్యే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించేందుకు నీటిపారుదల శాఖ గత జాతరల కన్నా అదనపు ఏర్పాట్లను చేసింది. ప్రధానంగా రెడ్డిగూడెం నుండి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. జంపన్న వాగులో ఉన్న 29 ఇంఫిలిట్రేషన్ వెల్స్ ల పూడికను చేపట్టింది. స్నాన ఘట్టాలపై ఉన్న బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ లను పునరుద్ధరించడంతోపాటు బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లకు నిరంతర నీటిని అందించేందుకు ఇంఫిల్టరేషన్ వెల్స్ లో సుబ్మెర్సిబుల్ పంపులను ఏరాటు చేసి పైప్ లైన్లను నీటిపారుదల శాఖ చేపట్టింది. నీటిపారుదల శాఖ ద్వారా దాదాపు రూ. 50 కోట్ల నిధులతో భక్తులకు ఏర్పాట్లు చేశారు. జంపన్న వాగు పొడుగునా 348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్ లను, 119 డ్రస్ చెంగింగ్ రూమ్ లను, జంపన్న వాగులో నీటి మట్టాన్ని ఒకే తీరుగా ఉంచేందుకు 9 క్రాస్ బండ్ లను నిర్మించారు. వీటితో పాటు, జంపన్న ఘాట్ లపై ఉన్న మెట్ల మరమత్తులు, జంపన్న వాగులో జలాలు కలుషితం కాకుండా నిరంతరం క్లోరినేషన్ చేపడుతున్నారు.

**అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

తాడ్వాయి మండలంలో దట్టమైన అడవిలో జరిగే ఈ మేడారం జాతర సందర్భంగా అటవీ సంరక్షణ తోపాటుగా పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రధానంగా, అటవీ సంపద ధ్వంసం కాకుండా ఉండేందుకు, అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాణాల నివారణ, దట్టమైన అడవుల గుండా వాహనాల రాకపోకల వేగాన్ని నియంత్రించడం లాంటి పనులను అటవీ శాఖ చేపట్టింది. వీటితోపాటు, ఖాళీగా ఉన్న అటవీ భూములలో పార్కింగ్ సదుపాయాన్ని కూడా కల్పించింది.

**నిరంతర విద్యుత్ సరఫరాకు 196 ట్రాన్స్‌ఫార్మర్లు, 67 కి.మీ ఎలక్ట్రిక్ లైను**

మేడారం జాతరలో అత్యంత కీలకమైన విద్యుత్ శాఖ, 24 గంటలూ ఏ ఒక్క నిమిషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకు గాను 911 ఎలక్ట్రిక్ స్తంబాలు, 196 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి వీటి నిర్వహణకు 350 అదనపు సిబ్బందిని నియమించింది. వీటితోపాటు, 43 పార్కింగ్ ప్రాంతాలలో కూడా విద్యుత్ సౌకర్యం కల్పించింది. ఇప్పటికే, జాతర ప్రాంతంలో ఉన్న 11 కేవీ, 33 కేవీ సబ్ స్టేషన్ లను సిద్ధం చేసింది. భక్తుల రక్షణ చర్యల్లో భాగంగా, 11 కేవీ, 33 కేవీ లైన్లు క్రాస్ అయ్యే జంపన్న వాగు వద్ద ఆరు గస్తీ టవర్లను ఏర్పాటుచేశారు. 50 ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఎమర్జెన్సీ బృందాలను నియమించారు. తాడ్వాయి, పస్రా మార్గంలో పెట్రోలింగ్ టీమ్ లను కూడా నియమించారు.

# ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేద్దాం

- **సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్కారాముల పిలుపు***
- **కొత్తూరులో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం**



**కొత్తూరు 24 జనవరి (డిడి9 వార్త ప్రతినిధి):**

షాద్ నగర్ ,కొత్తూరు పారిశ్రామిక ప్రాంతంలో ఫిబ్రవరి నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని విబి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లు లా రద్దు కై ఫిబ్రవరి లో జరబోయే సర్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం అని కార్మికులకు పిలుపు నిచ్చారు.

కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4లేబర్ కోడ్ లు 1.వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామిక వేత్తలు కనీస వేతనాలు ఇవ్వకుండా, తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులుబాటు ఉంది. ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళనలు చేస్తున్నారు. 2. పారిశ్రామిక సంబంధాల కోడ్ అనగా కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టడం 3. సామాజిక భద్రత కోడ్ 2020, అసంఘటిత కార్మికుల ద్వారానే కార్పొరేట్ లాభాలు సంపాదించడం 4. వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్, కార్మికుల కొరకు 4 కోట్ల వలన గతంలో 100 మంది కార్మికులు పని చేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన కోడ్ల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదు యాజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చెయ్యడం, లే అఫ్ చెయ్యడం, సరైన రక్షణ సౌకర్యాలు లేకపోవడం లాంటివి చట్టం లో ఉన్నాయి.

వికసిత్ భారత్ జిరామ్ జి" చట్టాన్ని రద్దు చేయాలి: వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం 2005" రూపొందింది. దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సం॥రంలో 100 రోజుల పని కల్పించాలి. ప్రస్తుతం రోజుకు 307 రూపాయలు ఇవ్వాలి. దేశంలో మొత్తం వ్యయంలో 90శాతం కేంద్రం 10శాతం రాష్ట్రాలు భరించాలి. ఈ చట్టం ద్వారా కరువుల్లో, కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరికింది. ఈ కార్యక్రమం కింద 26.56 కోట్ల మంది పని చేస్తున్నారు. అందులో దళితులు 18.63శాతం, గిరిజనులు 17.32శాతం ఉపాధి పొందుతున్నారు. దేశంలో 741 జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగుతున్నది. వెంటనే కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే నూతన చట్టాలను రద్దు చెయ్యాలని లేనిపక్షం లో దేశం లోని కార్మిక, కర్షక ఐక్యత తో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. రాజు . సిఐటియూ జిల్లా సహాయా కార్యదర్శి ఎన్.మల్లేష్ , నాట్కో యూనియన్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి. యూనియన్ నాయకులు కిర్య, శ్రీశైలం, శ్రీకాంత్,,హరికుమార్, సతీష్, కోటేశ్వరరావు, గన్యా,రమేష్, సుబ్బారావు, కిషన్ , జయరాజు రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, వెంకట్రావు,మల్లేష్, రామరాజు , కిరణ్, సుబ్బారావు ,ఎల్లప్ప , సుభాష్ రెడ్డి ,అలీ, మధు, రామచందర్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతాం

**మంథని జనవరి 24 (డిడి 9 వార్త) ;**

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుతామని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల ఖాళీలు భర్తీ చేయాలని, మహిళ శక్తి భవనాల నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమి అన్వేషించుట గురించి, గ్రామంలో ప్రత్యేక కార్మికులను నియమించి గ్రామంలో పరిశుద్ధ పనులు వేగవంతంగా చేయుటకు తీర్మానాలు చేశారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామ విద్యలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పోచాలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్,ఐకెపి సీసీలు బిక్షపతి, మల్లయ్య, వార్డు సభ్యులు బొడ్డు రవి, గాదెలత, థా మేర దేవయ్య, పిడుగు ఎల్ఐసి సదయ్య, గరిగంటి కృష్ణ, కారోబార్ రాచకొండ భీమరాజు, ఐకెపి వివోలు కలవేన రజిత, ఆకుల లత, పిల్లి విజయలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.



# 10లైట్లను అందజేసిన ఏఎంసీ చైర్మన్

**మంథని, జనవరి 24(డిడి 9 వార్త)**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఈనెల 27 నుంచి జరిగే సమ్మక్క సాలమ్మ జాతరకు గాను కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు పది డూమ్ లైట్ లను అందజేశారు. తన వంతుగా 10 లైట్లు అందజేస్తున్నానని ఆయా లైటులను గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు, సమ్మక జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వైనాల రాజు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య, జంగిలి కనకయ్య, రఫీక్, వేముల సత్యనారాయణ, లల్లు, పోల్ దాసరి సది, నల్లెల్లి శంకర్ పటేల్, కామెరా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం ఇబ్బంది పడుతున్న ఒకటో వార్డు ప్రజలు దగ్గరుండి మరమ్మత్తులు చేయిస్తున్న సర్పంచ్ మడకం. కుమారి, ఆంధ్రయ్య ....

**అశ్వరావుపేట: జనవరి24 (డిడి 9 వార్త)**

నారాయణపురం ఒకటో వార్డు నందు రెండు సంవత్సరాలుగా బోరు పనిచేయట్లేదు అని గ్రామస్తులు సర్పంచ్ గారికి తెలియజేయగా హుటాహుటిన మెకానిక్ ని పిలిచి తన సిబ్బందితో ఉదయం 6 గంటలకు చలిలో దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. దీనిని చూసిన అవార్డు ప్రజలు నాయకుడంటే ఎలా ఉండాలి అని ఆయనకి చెప్పటమే తడువుగా ఆ పని చేసినందుకు వార్డు తరపున ధన్యవాదాలు ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పసుపులేటి నరేష్ , మింద సుబ్బారావు చలకోటి ఈశ్వరయ్య పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల భద్రతపై పిల్లల పాత్ర

- **రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన – సీఐ ఇంద్రసేనా రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 24 (డిడి9 వార్త):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు, 'అరైవ్ - అలైవ్' కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తల్లిదండ్రులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ప్రమాదకరమని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదని హెచ్చరించారు. అలాగే ప్రతి వాహనానికి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండేలా తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్ఐ అనూష, స్కూల్ డైరెక్టర్ సమ్మారెడ్డి, ఉపాధ్యాయులు రజిత, మమతా, చందు, బ్లూ క్లోట్స్ సిబ్బంది మహేష్, సతీష్ పాల్గొన్నారు.



# గ్రామాన్ని విషాదంలో ముంచిన అకాల మరణం...

- **నివాళులర్పించిన ప్రజా ప్రతి నిధులు**

**జనగామ 24(డిడి 9వార్త)** చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బిజెపి జనగామ జిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి గారి కుమారుడు తోకల హృతిక్ రెడ్డి గారు గత నెల 30న జర్మనీలో ప్రమాదవశాత్తు మరణించి,ఈ రోజు ఉదయం స్వగ్రామానికి చేరుకున్న మృతదేహానికి హన్మకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీరా సీతారామ్ నాయక్,వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,బిజెపి మాజీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి గార్లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి,అంతిమ యాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గారు మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్,బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి, చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు గంటె ఉపేందర్ యాదవ్,స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల వెంకటరమణ గౌడ్,జఫర్గడ్ మండల అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్,ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు గుగ్గులోత్ మధు,నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ తౌటి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి గార్లు పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించిన నారాయణపురం సర్పంచ్ మడకం.కుమారి ఆంధ్రయ్య

**అశ్వరావుపేట: జనవరి24 (డిడి 9 వార్త)** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నారాయణపురం పురవీధుల్లో ర్యాలీగా తిరుగుతూ ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు బాలికల సాధికారతే ప్రగతిశీలమైన సమగ్ర తెలంగాణ నిర్మాణానికి దేశ భవిష్యత్తుకు కీలకమని ఆమె అన్నారు. ప్రతి భాలికకు నాణ్యమైన విద్య భద్రత ఆరోగ్యం సమాన అవకాశాలు అందించేందుకు ప్రతి ఒక్కరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బాలిక ధైర్యసహసాలతో ఆత్మవిశ్వాసంతో నాయకత్వ వహించేలా మన ప్రభుత్వం సంకల్పించింది ఆమె అన్నారు తెలంగాణ రైజింగ్ విజన్ :2047 కు అనుగుణంగా ప్రతి బాలిక తన సంపూర్ణ సామర్థ్యాన్ని సహకారం చేసుకుని రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో అర్ధవంతమైన పాత్ర పోషించి భవిష్యత్తు దిశగా మన నారాయణపురాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ నారాయణపురం హై స్కూల్ క్రీడలు నిర్వహించి బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ



సెక్రెటరీ మహేశ్వరి, ఉప సర్పంచ్ ఆకుల శీను, వార్డ్ మెంబర్స్, అంగనవాడి కార్యకర్తలు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కూకటి రామారావు, పరిటాల సందీప్, సవరం సుబ్బారావు మొదలైన వారు పాల్గొన్నారు




# ఆదివాసి ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం...ATF

- **ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..**
- **పాల్గొన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి సబక నాగరాజు.**

**జనవరి 24 డిడి 9 వార్త వెంకటాపురం.** వెంకటాపురం మండల కేంద్రంలో గల ఆశ్రమ ఉన్నత పాఠశాల చిరుతపల్లిలో మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ, ఎం. సోమ్లా చిరతపల్లి హెడ్మాస్టర్ చేతుల మీదుగా ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ (ATF) నూతన కాలమానిని ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ATF రాష్ట్ర ప్రచార కార్యదర్శి సభక నాగరాజు మాట్లాడుతూ.. ఉద్యోగులకు తక్షణమే పిఆర్సి ని విడుదల చేయాలని, నూతన పింఛను విధానాన్ని రద్దుచేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, ఆసియా ఖండంలోనే ఆదివాసి కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28,29,30 మూడు రోజులు సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పేరే జానకిరావు, యు. రాంబాబు, ఎట్టి బాబురావు, పి. నాగేశ్వరరావు, బి జయరాం, బి జీవనజ్యోతి, ఎ భాగ్యలక్ష్మి, టి వెంకటరమణ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆళ్ల హనుమంతరావు మృతి

- **బావమరిదిని ఆసుపత్రికి తీసుకువెళ్లేందుకు వెళ్తూ మృత్యువాత పడిన బావ**
- **జానకిపురం వద్ద జరిగిన ప్రమాదం**
- **కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు**





**బోనకల్,జవనరి24,(డీడీ9 వార్త):** బావమరిదిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి బయలుదేరిన బావ మృత్యువాత పడిన ఘటన బోనకల్ మండలంలోని జానకిపురంలోని రాజు చికెన్ సెంటర్ వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ఆళ్ల హనుమంతురావు(73) శనివారం ఉదయం 6:30 గంటల సమయంలో తన టీవీఎస్ వాహనంపై ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల కేంద్రానికి బయలుదేరాడు. అదే సమయంలో జానకిపురం వద్ద తన బంధువు కలవడంతో ఓ ఐదు నిమిషాలు పాటు మాట్లాడి బయలుదేరారు. ఇదే సమయంలో వైరా వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో టీవీఎస్ రోడ్డు కింద పడిపోవుగా హనుమంతరావు పడిపోయి తల రోడ్డు మార్జిన్ మీద పడింది. ఇదే సమయంలో లారీ వెనుక టైర్లు హనుమంతరావు తల మీద పోవటంతో అక్కడే మృతి చెందారు. లారీ డ్రైవర్ ఆ వెంటనే వేగంగా వెళుతుండగా స్థానికులు వెంటపడి పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు.ఆ తర్వాత సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు.బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హనుమంతరావు మృతదేహాన్ని మధిర ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పెద్దబీరవల్లి గ్రామానికి సీపీఐ(ఎం) నాయకులు, బంధువులు తరలించారు. హనుమంతరావు మృతితో కుటుంబంతోపాటు, ఆ గ్రామం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. తన బావమరిదిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి వెళుతూ హనుమంతరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో ప్రతి ఒక్కరు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతునికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుమారు నాలుగేళ్ల క్రితమే అనారోగ్యంతో భార్య మృతి చెందింది. హనుమంతురావు ఇద్దరు కుమార్తెలు ప్రభుత్వ ఉపాధ్యాయులు కావటమే కాక ఇద్దరు అల్లుళ్ళు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులే కావటం మరో విశేషం. కుమారుడు సాఫ్ట్వేర్ ఉద్యోగి. కోడలు గృహిణి. ఆళ్ల హనుమంతరావు పెద్ద బీరవల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. ఒక దపా ఉప సర్పంచ్ గా పనిచేశారు. పెద్దబీరవల్లి సొసైటీ డైరెక్టర్ గా కూడా పని చేశారు. పెద్దబీరవల్లిలో సీపీఐ(ఎం) అభివృద్ధిలో ఆళ్ల హనుమంతరావు పాత్ర చాలా కీలకం. పెద్దబీరవల్లిలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారంలో హనుమంతరావు చురుకైన పాత్ర నిర్వహించాడు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయడంలో హనుమంతరావు పాత్ర మరువలేనిది. పెద్ద బీరవల్లిలో మృతదేహాన్ని చూడటానికి సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో వచ్చారు. తమ నాయకుడి మృతదేహాన్ని చూసిన ప్రతి ఒక్కరు కన్నీరు పెట్టటం విశేషం. మృతదేహాన్ని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, ఉప సర్పంచ్ పెద్ద పోలు రామారావు, మాజీ సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, మిర్యాల వెంకటకృష్ణ, మాజీ సొసైటీ అధ్యక్షులు ఆళ్ల ప్రసాద్, గ్రామ శాఖా కార్యదర్శులు చింతలచెరువు రమేష్, సీనియర్ నాయకులు పెద్దపోలు కోటేశ్వరరావు, చల్లగుండ్ల రామనర్సయ్య, తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హనుమంతరావు మృతదేహంపై సీపీఐ(ఎం) పతాకాన్ని కప్పి నాయకులు నివాళులు అర్పించారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు

- **బాల్యం నుండే రోడ్డు భద్రతా అవగాహన పెంపొందించుకోవాలి:సీఐ మధు**
- **మద్యం సేవించి వాహనం నడపకూడదు: ఎస్సై వెంకన్న**

**బోనకల్,జనవరి 24,(డీడీ9 వార్త):** విద్యార్థులలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో మండల కేంద్రంలోని ముష్టికుంట్ల ప్రభుత్వ పాఠశాలలో "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర సీఐ డి మధు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత మరియు వాటిని పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు,రోడ్డు భద్రతను ప్రజా ఉద్యమంగా మార్చడమే "అరైవ్ అలైవ్ క్యాంపైన్-2026" ముఖ్య లక్ష్యమని,విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు,ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని పిలుపునిచ్చారు. బాల్యం నుండే రోడ్డు భద్రతా



అవగాహన పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎస్ఐ పొదిలి వెంకన్న మాట్లాడుతున్న హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపకూడదని,అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.విద్యార్థుల ద్వారా కుటుంబ స్థాయిలో ప్రవర్తనా మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య,గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు,స్కూల్ ప్రధానోపాధ్యాయులు,పిహెచ్సి డాక్టర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం

- **సత్యనారాయణపురంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు.**

**చర్ల, ఎస్ఎన్ పురం, జనవరి 24 (డిడి 9 వార్త)** చర్ల మండలం సత్యనారాయణపురంలో సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ నాయకత్వంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల, సత్యనారాయణపురంలో శనివారం వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ (81 బెటాలియన్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 26 జనవరి జాతీయ పండుగ యొక్క చారిత్రక, రాజకీయ ప్రాముఖ్యత గురించి ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు విద్యార్థులలో ఆలోచనాశక్తి, కళాత్మకత, దేశభక్తి, నైతిక విలువలను పెంచు



తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు వివిధ సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాజా సింగ్ తోమర్, డాక్టర్ ఫైజీ, డాక్టర్ దామోదర్ సింగ్ (మెడికల్ ఆఫీసర్), ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ సింగ్ ఇతర సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులందరూ విద్యార్థుల ప్రయత్నాలను ప్రశంసిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును కోరుకున్నారు.

# చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవం

**బోనకల్,జవనరి24,(డీడీ9 వార్త):** జనవరి 24 జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ ఆధ్వర్యంలో గోవిందాపురం(ఎల్) గ్రామంలో వివిధ అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత సమాన హక్కులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాలలో వ్యాస రచన,చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలు,నినాదాల ప్రదర్శన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ బాలిక దినోత్సవం గురించి క్రై సంస్థ ప్రతినిధులు పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. బాలికల ప్రాముఖ్యత,వారి సాధికారత,సమాజ నిర్మాణంలో వారి పాత్రపై ఉపాధ్యాయులు ,అతిథి వక్తలు విద్యార్థులకు సందేశాలు ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ,బాలికలు విద్య ద్వారా మాత్రమే స్వయం సాధికారత సాధించగలరని, ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునేలా తల్లిదండ్రులు మరియు సమాజం ప్రోత్సహించాలి" అని




అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చిలక కావేరి ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొని బాలికల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఏకలవ్య పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, జనవరి 24 డిడి 9 వార్త** 2026-27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో 6వ తరగతి (CBSE సిలబస్)లో ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉన్న గండుగులపల్లి, పాల్వంచ, గుండాల, టేకులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, సింగరేణి ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమంలో (CBSE) ప్రవేశాలకు గిరిజన బాలబాలికలు అర్హులని పేర్కొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా జనవరి 21 నుంచి ఫిబ్రవరి 20 వరకు https://tsemrs.telangana.gov.in వెబ్‌సైట్‌లో రూ.100 రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షను మార్చి 29న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ప్రవేశం పొందిన విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకుల ద్వారా నాణ్యమైన ఇంగ్లీషు విద్యతో పాటు ప్రభుత్వం అందించే అన్ని ఉచిత సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం సమీప ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాన్ని సంప్రదించాలని గిరిజన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు.





# వనదేవతలను దర్శించుకున్న సిపి దంపతులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను చెల్లించుక్కున్నారు. అనంతరం ఆలయ పూజారులు సీపీ దంపతులకు సత్కరించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో జాతర బందోబస్త్ ఏర్పాట్లపై ముచ్చటించారు.



# రామగుండం సీపీ ఎదుట 8 మంది మావోయిస్టుల లొంగుబాటు

- **ప్రభుత్వ పునరావాస పథకాలన్నీ అమలు**
- **రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 24 (డిడి9 వార్త):** నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీకి చెందిన ఎనిమిది మంది మావోయిస్టులు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఎదుట లొంగిపోయారు. ప్రశాంత జీవితం గడపాలనే నిర్ణయంతో కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వీరికి, తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకాల్లోని అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసులు, అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. "పోరు వద్దు - ఊరు ముద్దు" అంటూ తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.







# పామాయిల్, మునగ సాగు చేసుకోండి దీర్ఘకాలం అధిక ఆదాయం పొందండి

- **కరక గూడెం మండల రైతులను కోరిన వ్యవసాయ అధికారి . ADA తాతారావు**

**కరకగూడెం జనవరి 25 (డిడి 9 వార్త)**

భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలంలో శనివారం ఎరువులు పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ అధికారి ఏ డి ఏ తాతారావు ఆకస్మికంగా తనిఖీలు చేశారు.అనంతారం గ్రామంలోని ఎరువుల దుకాణాల స్టాక్ రిజిస్టర్ లను తనిఖీలు చేశారు. అనంతరం గ్రామంలోని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు పామాయిల్, మునగ పంటలను వేసుకొని అధిక ఆదాయం పొందాలన్నారు. అలాగే ఆక్వా రైతులు కోరమేను చేపలను వేసుకొని అధిక ఆదాయం పొంద వచ్చు అన్నారు. రైతులు ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకం తగ్గించి CVR పద్ధతి ద్వారా( మట్టితో ఎరువును తయారు చేయు పద్ధతి) ప్రధాన పంటలైన మిర్చి, వరి ధాన్యాలను పండించాలన్నారు రసాయన ఎరువులు వాడకం తగ్గించడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండొచ్చు అన్నారు. ముఖ్యంగా రైతులు పామాయిల్, మునగ పంటలను వేసుకొని దీర్ఘకాలం అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామంలోని ఎరువుల దుకాణ యజమానులు కొమ్మ సత్యనారాయణ, అత్తే నాగేశ్వరరావు, సలుగు బిక్షపతి, వనమాల చంద్రమోహన్ మరియు ఏఈఓ అనిల్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు



# మొబైల్ ఫోన్లు17 లక్షల విలువైన 64 రికవరీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి24)...**

పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన 17 లక్షల విలువైన 64 మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా గుర్తించి,పేట్ బషీరాబాద్ పీఎస్ లో వాటిని సంబంధిత యజమానులకు తిరిగి అందజేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.ఫిర్యాదుల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్ ఫోన్లను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మొబైల్ ఫోన్ పోయిన వారు వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సీఈఐఆర్ పోర్టల్‌లో తమ మొబైల్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏసీపీ వెంట పేట్‌బషీరాబాద్ పీఎస్ ఎస్‌హెచ్‌వో కె. విజయ వర్ధన్, డీఐ డి. అజయ్ కుమార్, డీఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు...




# ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

- **పొగరహిత వంటతో మహిళల ఆరోగ్యం సురక్షితం**
- **గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి**
- **దేశవ్యాప్తంగా 10 కోట్ల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ**
- **గుగులోతు నాగేశ్వరరావు బిజెపి నాయకులు**



బోనకల్,జనవరి 24,(డీడీ9 వార్త):

బోనకల్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన 10 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను శనివారం బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, సర్పంచ్ కొండ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బోనకల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పొగరహిత వంటతో మహిళల ఆరోగ్యం మెరుగుపడుతుందని, అలాగే వంట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలకు ఉచిత గ్యాస్ కంపెనీ నిర్వహించడం జరిగిందని, కొత్తగా రేషన్ కార్డు వచ్చినారు అందరూ గ్యాస్ ఏజెన్సీ దగ్గరికి వెళ్లి ఆన్లైన్ చేయించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగుల నాగేశ్వరరావు జిల్లా నాయకులు వీరపనేని అప్పారావు, పెద్దలు గుండపునేని సుధాకర్ రావు , మోర్ల శీను , 2వ వార్డు సభ్యులు మరీదు శేషు, 6 వార్డు సభ్యులు అంతోటి సునీత ,11వ వార్డు సభ్యులు ఉప్పర శ్రీను,12వ వార్డు సభ్యులు షేక్ నౌషిక, షేక్ బాజీ ,జరుపుల శివకృష్ణ అంతోటి రవి ప్రసాద్,

భారత్ గ్యాస్ ఏజెన్సీ శ్రీను లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రోజ్‌గార్ మేళా ద్వారా నెలపోగుల గ్రామానికి చెందిన గుగ్గిళ్ల గణేష్ కీ ఉద్యోగ నియామక పత్రం

**జనగామ జనవరి 24(డిడి 9 వార్త):**

దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో 45 ప్రాంతాల్లో ఒకేసారి 61 వేల మందికిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొని అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, ప్రభుత్వ సేవల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, రైల్వేలు, పోస్టల్, రక్షణ విభాగాలు, పారామిలిటరీ బలగాల్లో ఎంపికైన అభ్యర్థులకు ఈ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది. కార్యక్రమం సందర్భంగా అధికారుల చేతుల మీదుగా అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్ ని నెలపోగుల గ్రామనీ కీ గుగ్గిళ్ల గణేష్ ఆదుకోవడంతో వారి తల్లితండ్రులు యాకలక్ష్మి అబ్బాసాయిలు మరియు కుటుంబా సభ్యులు అయినా చింత ఎల్లస్వామి మరియు చింత నవీన్ మరియు గ్రామంలోని పెద్దలు అభినందనలు తెలియజేయడం జరిగింది అందజేశారు.




# గిరిజన గురుకుల ప్రవేశాల గడువు పొడిగింపు

**భద్రాచలం, జనవరి 24 (డిడి9 వార్త)**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతిలో ప్రవేశాలకు, అలాగే 6 నుంచి 9వ తరగతుల వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. గిరిజన సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల స్కూళ్లలో ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థులు తమ సమీపంలోని మీసేవ కేంద్రాల ద్వారా లేదా అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని



ఆయన పేర్కొన్నారు. గడువు పొడిగించిన ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# భద్రాచలంలో ఎలక్ట్రీషియన్ అనుమానాస్పద మృతి

**భద్రాచలం, జనవరి 24 డిడి9 వార్త**

భద్రాచలంలోని వెంకటేశ్వర కాలనీలో శనివారం జమ్ముల మురళీధర్(55) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....వెంకటేశ్వర కాలనీలో డెకరేషన్ గోడౌన్‌లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న మురళీధర్ శుక్రవారం రాత్రి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఉదయం గోడౌన్ వద్దకు వచ్చి చూడా మృతి చెంది ఉండటంతో పాటు తలకు గాయలయ్యాయి. దీంతో భార్య పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి సంఘటన స్థలంను పరిశీలించారు. అలాగే మురళీ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కొమ్ముగూడెం జీపీ భవన్‌కు శంకుస్థాపన

- **స్థల దాతను సన్మానించిన సర్పంచ్ భద్రయ్య**

**డిడి9 వార్త జనవరి24 ఖమ్మం బ్యూరో (కారేపల్లి):**

కారేపల్లి మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయ భవన్ కు శనివారం సర్పంచ్ కల్తి భద్రయ్య శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన కరపటి వెంకfమ్మ జీపీ భవన నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. దానిలో కొమ్ముగూడెం పాలకవర్గం ఆధ్వర్యంలో భూమి భూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. స్థ□దాత కరపటి వెంకటమ్మను పాలవర్గం అభినందించి సన్మానించింది. ఈసంధర్భంగా సర్పంచ్ కల్తి భద్రయ్య మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీ అభివ□ద్ధికి క□షి చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పూనెం రమ, కార్యదర్శి లోకేశ్వరి, వార్డు సభ్యులు నగేశ్, శ్రీను, భవాణి, విష్ణుమూర్తి, హరీష్, గ్రామస్తులు సట్టు వీరభద్రం, పెనక సత్యం, పూనెం వెంకటేశ్వర్లు, నర్సింహరావు, ఈసం రాజు, అశోక్, వర్స సీతారాములు, పెనక వెంకన్న, శ్రీను, జగన్, పాయం కోటి పాల్గొన్నారు.




# ఉత్సాహంగా ఐటీడీఏ ఉద్యోగుల క్రీడలు

- **రెండో రోజు పోటీలను ప్రారంభించిన పీఓ బి. రాహుల్**
- **వారితో కలిసి ఆడి అలరించిన ప్రాజెక్ట్ అధికారి**


**భద్రాచలం, జనవరి 24 డిడి9 వార్త**

కిన్నెరసాని క్రీడా మైదానంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల క్రీడా పోటీలు శనివారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ క్రీడలను ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం విధి నిర్వహణలో బిజీగా ఉంటూ గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్న ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, మహిళలు అన్ని రంగాల్లో సమర్ధవంతంగా రాణిస్తున్నారనే విషయాన్ని ఇవే నిరూపిస్తున్నాయని అన్నారు. అందరూ కలసి సరదాగా ఆటల్లో పాల్గొనడం ద్వారా మంచి ఉత్సాహం, ఆనందం లభించిందని పేర్కొన్నారు. ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించేందుకు ఇలాంటి క్రీడలు అవసరమని తెలిపారు. ఐటీడీఏ పీఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి పలు ప్రణాళికలు అమలు చేస్తున్నామని, జాతీయ స్థాయిలో గిరిజన విద్యార్థులు క్రీడల్లో రాణించేలా తన వంతు సహకారం అందిస్తున్నానని బి.రాహుల్ అన్నారు. ఉద్యోగులతో కలిసి తాను కూడా క్రీడల్లో పాల్గొనడం తన విద్యార్థి దశను గుర్తు చేసిందని తెలిపారు. క్రీడలను విజయవంతం చేసిన అన్ని స్థాయి సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. వివిధ క్రీడలలో విజేతలు ఇలా ఉన్నారు. వాలీబాల్ పురుషుల విభాగంలో భద్రాచలం టీం-బి ప్రథమ బహుమతి, టీం-సి ద్వితీయ బహుమతి సాధించింది. మహిళల విభాగంలో దమ్మపేట బి టీం ప్రథమ, ఏ టీం ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. టెన్నికాయిట్ పురుషుల విభాగంలో భద్రాచలం బి టీం ప్రథమ, ఖమ్మం బి టీం ద్వితీయ స్థానంలో నిలిచింది. 50 మీటర్ల పరుగులో పురుషుల విభాగంలో దశరథ్ మొదటి స్థానం, బి.సేన (ఖమ్మం) రెండో స్థానం, రాకేష్ మూడో స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీడీ విజయలక్ష్మి, భద్రాద్రి, ఖమ్మం ఏసీఎంఓలు రాములు, కె.రమేష్, దమ్మపేట ఏటీడీవో చంద్ర మోహన్, ఇల్లందు భారతి దేవి, వైరా పి.రమేష్, ఖమ్మం సత్యవతి, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, ఏఎస్ఓలు కె.వెంకట్ నారాయణ, ఎస్.నాగేశ్వరరావు, పీజీహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రాణం పోస్తున్న 'ఐటీడీఏ మ్యూజియం'

- **ఐటీడీఏ పీఓ రాహుల్‌పై మేజిస్ట్రేట్ వెంకట్రావు ప్రశంసలు**
- **కుటుంబ సమేతంగా మ్యూజియం సందర్శన**

**భద్రాచలం, జనవరి 24 ( డిడి9 వార్త )**



గిరిజనుల విశిష్ట జీవనశైలి, వారి అద్భుత సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పర్యాటకులకు ప్రతిబింబించేలా ఐటీడీఏ ప్రాంగణంలో మ్యూజియంను తీర్చిదిద్దడం అభినందనీయమని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి. వెంకట్రావు కొనియాడారు. మ్యూజియం రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శనివారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం, మేజిస్ట్రేట్ వెంకట్రావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించారు. అక్కడ ప్రదర్శించిన గిరిజన కళాఖండాలు, పురాతన వస్తువులను వారు ఆసక్తిగా తిలకించారు.

**ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ..**

"స్వామివారి దర్శనం కోసం భద్రాచలం రాగా, ఇక్కడి మ్యూజియం గురించి తెలిసి సందర్శించాం. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని, వారి పనిముట్లు, కళాఖండాలను నేటి తరానికి, చిన్నపిల్లలకు తెలిసేలా భద్రపరచడం గొప్ప విషయం. ప్రతి అంశంపై తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల పర్యాటకులకు పూర్తి అవగాహన కలుగుతోంది. గిరిజన జీవన విధానాన్ని పరిరక్షించడంలో ఐటీడీఏ తీసుకున్న చొరవ ప్రశంసనీయం," అని పేర్కొన్నారు. మ్యూజియంలో గడిపిన సమయం తమకు ఎంతో జ్ఞానాన్ని, అనుభూతిని ఇచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# లక్ష్మణ్ బాబు మాతృమూర్తిని పరామర్శించిన బడే నాగజ్యోతి

**వెంకటాపురం,జనవరి 24,(డిడి9 వార్త):**

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాతృమూర్తి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని రెనోవా సెంచరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆసుపత్రికి వెళ్లి లక్ష్మణ్ బాబు మాతృమూర్తిని పరామర్శించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మడ్డి హరీష్ గౌడ్

**పెద్దపల్లి జిల్లా, (డి డి 09 వార్త) జనవరి 24**



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామం గ్రామానికి చెందిన మడ్డి హరీష్ గౌడ్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అతనికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారని, వారి కుటుంబ సభ్యులు భార్య లావణ్య తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది సంవత్సరాలుగా సొంతగా వ్యాపారం నిర్వహించుకోవడం జరుగుతుందని, దీనిలో భాగంగానే వ్యాపారంలో కొంతమేరకు లాస్ కావడంతో కొంతమంది వద్ద అప్పులు తెచ్చి వ్యాపారం చేసుకోవడం జరుగుతుందని, అనుకున్న విధంగా వ్యాపారం కొనసాగాకపోవడంతో అప్పులు ఇచ్చినవారు అడగడంతో డబ్బులు అందక అప్పులు కట్టక మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని వారి భార్య లావణ్య తెలిపారని వారు తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అంతర్గాం ఎస్సై బోగే వెంకటస్వామి తెలిపారు.



# రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి బీఆర్ఎస్ నాయకులు

- **భద్రాద్రి రామయ్య ప్రసాదం అందజేత**

**భద్రాచలం, జనవరి 24 డిడి9 వార్త**

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, కోటగిరి ప్రబోద్‌కుమార్, పూర్ణ, ప్రేమ్‌కుమార్‌లు కొత్తగూడెంలో కలిసారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు భద్రాద్రి రామయ్య ప్రసాదంను అందజేశారు. అలాగే భద్రాచలం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# రామాలయంలో నేడు రథ సప్తమి వేడుకలు

**భద్రాచలం, జనవరి 24 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నేడు రథ సప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు తెలిపారు. రేపు ఉదయం 6:30 గంటలకు ఆలయం కింద గల గోశాల వద్ద స్వామి వారు సూర్యప్రభ వాహనంపై స్వామి వారు దర్శనమిస్తారని, 6.30 గంటలకు సూర్య భగవానుడికి ఎదురుగా నిలబడి సామూహిక ఆదిత్య పారాయణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆదిత్య పారాయణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

